

# నిరుపేద పిల్లలకు దుస్తుల పంపిణీ

ధర్మసాగర్, జనవరి 21: నిరుపేద గుడిసెవాసుల పిల్లలకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు శనివారం దుస్తులు పంపిణీ చేశారు. ధర్మసాగర్ మండలం కరుణాపురం జేఎంజే కళాశాల సమీపంలో గుడిసెలు వేసుకున్న నిరుపేద కుటుంబాలకు చెందిన పేద పిల్లలను గుర్తించారు. పాఠశాలలోని విద్యార్థులందరూ కలిసి చిన్న పిల్లలకు సంబంధించిన బట్టలు, ప్యాంట్స్, టీషర్ట్లు సేకరించి 60మంది నిరుపేద విద్యార్థులకు పంపిణి చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా డీపీఎస్ విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు కిరణ్మయి, ఉపాధ్యాయులు అభినందించారు.



నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు